క్లుప్తంగా

అంగన్‌వాడీలకు వేసవి సెలవులు ప్రకటించాలి



మద్దూరు: ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా అంగన్‌వాడీలకు మేలో సెలవులు ప్రకటించాలని సీఐటీయూ, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ యూనియన్ నాయకులు బుధవారం మద్దూరు ప్రాజెక్టు కార్యాలయంలో సూపర్‌వైజర్‌కు వినతిపత్రం అందజేశారు. పాఠశాలలకు విద్యాశాఖ సెలవు ఇస్తున్న నేపథ్యంలో చిన్నారుల కోసం నిర్వహించే అంగన్‌వాడీలకు కూడా నెల మొత్తం సెలవు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. మే లో సెలవు ప్రకటించాలని కోరుతూ ఈ నెల 24న రాష్ట్రంలో అన్ని కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు సీఐటీయూ నాయకులు మహ్మమద్ అలీ తెలిపారు.

నేడు భూభారతిపై అవగాహన సదస్సు

నర్వ: భూభారతి చట్టం 2025పై గురువారం మధ్యాహ్నం 2 గంటలకు నర్వలోని రైతువేదికలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్ తెలిపారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా కలెక్టర్ సిక్తాపట్నాయక్, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు, అన్ని విభాగాల అనుబంధ నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

కోస్గి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ బక్క శ్రీనివాసులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రేపు మధ్యాహ్నం 2 గంటలకు పట్టణంలోని లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నామని తెలిపారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



నారాయణపేట ఎడ్యుకేషన్: విద్యార్థులు అథ్లెటిక్ క్రీడల్లో రాణించాలని డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని స్థానిక మినీ స్టేడియంలో ప్రతి రోజు సాయంత్రం ఖేలో ఇండియా అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్‌లో హారికదేవి శిక్షణను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఖేలో ఇండియా అథ్లెటిక్ కోచ్ హారిక దేవి, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రమణ, పీఈటీ అక్తర్‌పాషా, అజయ్, జనార్దన్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ నోడల్ అధికారికి సన్మానం



నారాయణపేట రూరల్: జిల్లాలోని అన్ని ప్రభుత్వ కళాశాలలతో పాటు ప్రైవేటు కాలేజీల విద్యార్థులు చక్కటి ఫలితాలను సాధించేందుకు కృషి చేసిన ఇంటర్ జిల్లా నోడల్ అధికారి సుదర్శన్‌ను బుధవారం ప్రిన్సిపాళ్లు, అధ్యాపకుల బృందం శాలువా కప్పి, మొక్కలు అందించి అభినందించారు. కార్యక్రమంలో అబ్దుల్ ముజీబ్, శ్రీనివాస్, పటేల్ రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, చాంద్ పాషా, వెంకట్ నాయక్, హనుమంతు, హర్ష పాల్గొన్నారు.

నవోదయకు విద్యార్థి ఎంపిక

మాగనూర్: ప్రభుత్వం విడుదల చేసిన నవోదయ ఫలితాల్లో నేరడగం శ్రీ సిద్ధలింగేశ్వర విద్యార్థి గణేష్ 6వ తరగతిలో సీటు సాధించాడని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రెసిడెంట్ శ్రీ సిద్ధలింగ మహాస్వామి విద్యార్థిని అభినందించారు.

జిల్లా జడ్జికి స్వాగతం



నారాయణపేట టౌన్: జిల్లా కోర్టులో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జడ్జి బోయ శ్రీనివాస్‌కు బుధవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో నారాయణ పేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామాజీ, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కున్సీ ఉన్నత పాఠశాలలో..



కృష్ణాలో..



పెద్దజట్రం పాఠశాలలో..

విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి

సాక్షి, నెట్‌వర్క్: రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థలకు వేసవి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో విద్యార్థులను జాగ్రత్తగా చూసుకోవాలని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు సూచించారు. ఈత వెళ్లే సమయంలో చెరువులు, కుంటల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎండలకు ఎక్కువగా తిరగకుండా చూసుకోవాలన్నారు. సమయం వృథా చేయకుండా స్పోకెన్ ఇంగ్లిష్, కంప్యూటర్, డ్రాయింగ్, తెలుగు, ఆంగ్లంలో పుస్తకాలు, వార్తాపత్రికలు చదివించడం, ఇతర విషయాలపై దృష్టి సారించాలన్నారు.

- మాగనూర్ మండలంలోని వడ్వాట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి, తల్లిదండ్రులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గురురాజారావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ తిరుపతమ్మ, ఉపాధ్యాయులు పురుషోత్తంబాబు, కోట్ల శ్రీనివాసులు, భీంరెడ్డి, అమ్మన్న, బాలప్ప, శ్రీనివాసురావు, రవీందర్‌రెడ్డి, రాంగోపాల్, రేణుక, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.
- ఊట్కూరు మండలంలోని పెద్దజట్రం, ఎర్గట్‌పల్లి పాఠశాలల్లో బుధవారం విద్యార్థులకు ప్రొగ్రెస్‌కార్డులు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తమ్మప్ప, ఉపాధ్యాయులు శ్రీనివాస్, జైకుమార్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.
- కృష్ణా మండలంలోని కున్సీ ఉన్నత పాఠశాలలో మే 1 నుంచి 10 రోజుల పాటు విద్యార్థులకు యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు హెచ్‌ఎం సంతోషి తెలిపారు. ముడుమాల్‌దొడ్డి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రొగ్రెస్ కార్డులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్, నర్సిములు, ఖాసీమ్‌అలీ, రమేష్, సౌమ్య, నాగేష్, శివరాజ్‌పాటిల్, అజయ్, ఈరణ్ణ తదితరులు పాల్గొన్నారు.
- మక్తల్ మండలం కర్ని ప్రాథమిక పాఠశాలల్లో 2024–25 విద్యా సంవత్సరంలో అన్ని సబ్జెక్టుల్లో ప్రతిభ కనభరిచి, తరగతి గదిలో నాయకత్వం వహిస్తూ తోటివారికి ఆదర్శంగా ఉన్న విద్యార్థి పి. అనుశ్రీకి ఉత్తమ విద్యార్థి పురస్కారం దక్కింది. హెచ్‌ఎం రమేష్‌గాయిత్రి ఆధ్వర్యంలో జీహెచ్‌ఎం వెంకటయ్యగౌడ్ విద్యార్థిని సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మారుతి, వెంకటేష్, రమ్య, ప్రతిభ, కల్పన, విద్యార్థులు పాల్గొన్నారు.
- మరికల్ మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో బుధవారం విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదుక పూజ చేసి, ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెట్ చెన్నారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- నారాయణపేట మండలంలోని కోటకొండ, జాజాపూర్ తదితర పాఠశాలల్లో తరగతుల వారీగా ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు కిరిటాలు ధరింప చేసి అభినందించారు.అదేవిధంగా ప్రత్యేకంగా విద్యార్థుల ఫొటోలతో గ్యాలరీలను ఏర్పాటు చేశారు.
- ధన్వాడ మండల కేంద్రంలో సాయిసరస్వతి విద్యామందిర్ పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. ఆధ్యాత్మికవేత్త నారాయణపేట జిల్లా శక్తి పీఠం వ్యవస్థాపకుడు డాక్టర్ శాంతానంద పురోహితు పాల్గొని తల్లిదండ్రుల గొప్పతనం గురించి వివరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నారాయణరెడ్డి, కరస్పాండెంట్ నారాయణ, హెచ్‌ఎం అన్నపూర్ణ సిబ్బంది పాల్గొన్నారు.



వడ్వాట్ పాఠశాలలో మాట్లాడుతున్న హెచ్‌ఎం గురురాజారావు



పూజలు నిర్వహిస్తున్న తల్లిదండ్రులు, విద్యార్థులు



జాజాపూర్‌లో..

పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

ఊట్కూరు: యాసంగి సీజన్‌లో పొరుగు రాష్ట్రం కర్ణాటక నుంచి వరిధాన్యం అక్రమంగా రాకుండా చెక్‌పోస్ట్ వద్ద పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ కృష్ణంరాజు సూచించారు. మండలంలోని సమస్తపూర్ చెక్‌పోస్టును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తెలంగాణ, కర్ణాటక బోర్డర్‌లో సమస్తపురం శివారులో రెవెన్యూ, పోలీస్ సిబ్బందితో ఆధ్వర్యంలో చెక్‌పోస్టును ఏర్పాటు చేసిందన్నారు. కర్ణాటక నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, నంబర్లను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. వరిధాన్యం వాహనాలు వస్తే రెవెన్యూ అధికారులకు అప్పగించాలని, లేదా వాహనాలను తిప్పి పంపించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసులు రాజనర్సింహగౌడ్, మధు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ కృష్ణంరాజు

26న మరికల్‌కు జాన్‌వెస్లీ రాక



వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

అమరచింత: నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రానికి ఈనెల 26న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్ తెలిపారు. మరికల్ పట్టణంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26న ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలంటూ నిర్వహించే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారన్నారు. ఈమేరకు బుధవారం కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను పట్టణంలోని హైస్కూల్ ఆవరణలో విడుదల చేశారు. సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న కార్యక్రమానికి ఉపాధి కూలీలతో పాటు వ్యవసాయ కూలీలు, వివిధ రంగాల శ్రామికులు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో చెరుకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జీఎస్ గోపి, సీఐటీయూ సహాయ కార్యదర్శి ఆర్‌ఎస్ రమేష్, సుజ్ఞానం, రాఘవేంద్ర పాల్గొన్నారు.

విధి నిర్వహణలో మెరుగ్గా పని చేయాలి

- అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): విధి నిర్వహణలో మెరుగ్గా పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. బుధవారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్‌లో మినీ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో నేర్చుకున్న విషయాలు మరింత మెరుగ్గా పని చేసేందుకు ఉపయోగ పడతాయని పంచాయతీ కార్యదర్శులు శిక్షణ తీసుకోవడం వల్ల వారికి తెలియని విషయాలు తెలుసుకోవచ్చన్నారు. రోజువారి ఉద్యోగంలోని సవాళ్లను అధిగమించేందుకు ఈ శిక్షణ వారికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రిసోర్స్ పర్సన్ పి.కృష్ణ రిటైర్డ్ డీపీఓ, అడ్డాకల్ ఎంపీడీఓ విజయ్ కుమార్, జడ్చర్ల మండలం ఎల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న 35 మంది పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణ ఇచ్చారు. మొదటి రోజు సమాచార హక్కు చట్టం–2005, పంచాయతీ కార్యదర్శి పాత్ర, గ్రామ సభ సమాచార హక్కు, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం–2018, వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో జిల్లా పంచాయతీ అధికారి పార్థ సారథి, ప్రాంతీయ శిక్షణ కేంద్రం మేనేజర్ హనుమంతు, పంచాయతీ సెక్రటరీలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

రైతుల సంక్షేమానికే ధాన్యం కొనుగోలు కేంద్రాలు

మద్దూరు: ప్రభుత్వం ఏర్పాటు చేసినా ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది భీములు సూచించారు. బుధవారం మద్దూరులో నూతనంగా డీఆర్‌డీఏ, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని అయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సంజీవ్‌కుమార్, బాబు స్వామి, వెంకట్‌రాములుగౌడ్, మాధవరెడ్డి, పురుషోత్తం, సుభాష్, వెంకటప్ప పాల్గొన్నారు.

కోస్గి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం డీఆర్‌డీఏ–ఐకేపీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ వార్ల విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిప్రసాద్‌రెడ్డి, ఏపీఎం చంద్రశేఖర్, రఘువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, నాగులపల్లి నరేందర్, మోహన్‌రెడ్డి, టెంటు నర్సింహ, సుధాకర్‌గౌడ్, ప్రశాంత్ రెడ్డి, సీసీ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



కోస్గిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

ప్రజల దాహార్తిని తీర్చడం అదృష్టం



మరికల్: వేసవిలో ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాల ద్వారా ప్రజల దాహార్తిన్ని తీర్చడం అదృష్టమని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. మండలంలోని అప్పంపల్లి స్టేజీ వద్ద రాంరెడ్డి, సత్యమ్మ దంపతుల జ్ఞాపకర్థంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, సూర్యమోహన్‌రెడ్డి, కృష్ణయ్య, వీరన్న, నారాయణరెడ్డి, హరీష్, రాములు, వెంకట్రామారెడ్డి, గోపాల్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం నిర్మిస్తేనే బిల్లు

నవాబుపేట: ప్రభుత్వం నిరుపేదలకు అందించిన ఇందిరమ్మ ఇళ్లు నిబంధనల ప్రకారం నిర్మించాలని మండల స్పెషల్ అధికారి సుదర్శన్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని మండల అధికారులు, గ్రామాల స్పెషల్ అధికారులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం లబ్ధిదారులకు ప్రత్యేకంగా ఇచ్చిన సూచనలు అనుసరించాలని ఆయన వివరించారు. మండల అధికారులు, గ్రామ అధికారులు సైతం లబ్ధిదారులకు అవగాహన కలిగించాలని ఆయన సూచించారు. ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తున్న తరుణంలో విడతల వారీగా బిల్లులు నేరుగా లబ్ధిదారుని ఖాతాలో జమ అవుతాయని ఆయన వివరించారు.



మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి

మండల ప్రత్యేకాధికారిగా సుదర్శన్..

మండల స్పెషల్ అధికారిగా ఉన్న కో ఆపరేటివ్ అధికారి శంకరాచారి స్థానంలో కొత్తగా సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ డీడీ సుదర్శన్‌ను నియమించినట్లు ఎంపీడీఓ జయరాంనాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మండల బాధ్యతలు స్వీకరించారు.

కారుకు తప్పిన ప్రమాదం

మాగనూర్: మండల కేంద్రంలో కారు అదుపు తప్పిన ఘటనలో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. మండల కేంద్రంలో ఎన్‌హెచ్ రోడ్డు వెడల్పు చేయడంతో ఒక్కసారిగా రోడ్డు ఎత్తు గణనీయంగా పెరిగిందని, దీంతో ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లే దారి లోతట్టుగా మారిందన్నారు. ముఖ్యంగా రోడ్డు పక్కనే ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో ఆస్పత్రికి వచ్చే వాహనాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. బుధవారం మక్తల్ నుంచి ఆస్పత్రి వైపునకు వస్తున్న కారు అదుపు తప్పడంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వైపు దూసుకెళ్లింది. డ్రైవర్ అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పిందని తెలిపారు. గతంలో అధికారులకు అనేక సార్లు విన్నవించినా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించడం లేదని, అధికారులు స్పందించి మరో చోటుకు ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.



ప్రమాదానికి గురైన కారు

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

మక్తల్: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని డీడబ్ల్యూడీఓ జయ అన్నారు. బుధ వారం మక్తల్‌లో మినీ ఫంక్షన్‌హాల్‌లో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. మక్త ల్, మాగనూర్, కృష్ణ, నర్వ మండలాలు, జక్లేర్ సెక్టార్లల్లో ఉన్న అంగన్‌వాడీ టీచర్లు, లబ్ధిదారులు హాజరైయ్యారు. అనంతరం గర్భిణులకు సీమంతం చేశారు. గర్భిణులు పౌష్టికాహారం క్రమంతప్పకుండ తీసుకోవడం ద్వారా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ సోజినిమట్ట, సూపర్‌వైజర్ మల్లేశ్వరి, రామశ్వరి, జ్యోతి, రాజేశ్వరి, అరుణ, రాజేష్, ఆలీ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడీలు

రోడ్డు నిబంధనలు పాటించాలి



ఆత్మకూర్: వాహనదారులు, ప్రయాణికులు రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని సీఐ శివకుమార్, ఎస్‌ఐ నరేందర్ అన్నారు. బుధవారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా వాహనదారులకు, ప్రయాణికులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని, అనుమతి పత్రాలు వెంట ఉంచుకోవాలని, హెల్మెంట్ ధరించాలని, మద్యం తాగి డ్రైవింగ్ చేయరాదని హెచ్చరించా. కార్యక్రమంలో ఏఎస్‌ఐ రోషయ్య, సిబ్బంది రవీందర్, బాలరాజు, రమేష్, రామకృష్ణ, గుప్త, వాహనదారులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

ఉగ్రమూకలను అంతమొందించాలి

కోస్గి రూరల్: పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను అంతమొందిచాలని నినాదాలు చేస్తూ పలు హిందూ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని రామాలయం చౌరస్తా నుంచి శివాజీ చౌరస్తా వరకు కొవ్వత్తులతో అమరకులకు సంఘీభావ ర్యాలీ చేపట్టారు. పలువురు మాట్లాడుతూ ప్రకృతి రమణీయమైన కశ్మీర్‌లో ఉగ్రవాదులు మతం పేరు అడిగి అమాయక హిందువులను చంపడం దారుణమన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందుతున్న తరుణంలో దాడులు చేయడంపై హిందువు జాగృతం కావాలన్నారు. కార్యక్రమంలో ప్రశాంత్, భరత్‌గౌడ్, బద్రీనాథ్, శ్రీకాంత్, అంజయ్య, బాలరాజు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ఉగ్రవాదుల దాడి అత్యంత అణాగరికం

ఊట్కూరు: కశ్మీర్‌లోని బైసరాన్‌లో అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి చేయడం అత్యంత హేయమైన చర్య బంగారు తెలంగాణ రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్‌అన్సార్ ఉస్సేన్, జిల్లా అధ్యక్షుడు శివాజీ బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ ఘటనలో 28 మంది పర్యాటకులు మృతి చెందడం, సుమారు 20 మంది గాయాల పాలు కావడంపై బాధాకరమని, బాధిత కుటుంబాలకు దేశం అండగా నిలవాలని కోరారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నారాయణపేట టౌన్: హిందువుల జోలికి వస్తే సహించేది లేదని పలువురు హిందూ సంఘాల నాయకులు హెచ్చరించారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో యాత్రికులను మతం పేరుతో కాల్చి చంపిన ఉగ్రమూకలకు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ మేరకు బుధవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలోని మెయిన్ చౌక్ నుంచి సత్యనారాయణ చౌరస్తా వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ, బీజేపీ, ఏబీవీపీ, ఆర్‌ఎస్‌ఎస్ సభ్యులతో పాటు పలువురు హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పిరికిపంద చర్య

పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి పిరికిపంద చర్య అని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్‌రామిరెడ్డి అన్నారు. దాడికి పాల్పడిన ఉగ్రమూకలను కఠినంగా శిక్షించాలని, బాధితులకు అండగా కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గోపాల్, బలరాం పాల్గొన్నారు.

మక్తల్: పహల్గాంలో ఉగ్రదాడులను ఖండిస్తున్నామని, దాడిలో మరణించిన వారికి పట్టణంలో కొవ్వొత్తుల ప్రదర్శనతో నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో అంజనేయులు, శ్రావణ్‌కుమార్, ఈసరి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

నర్వ: జమ్ముకశ్మీర్‌లో అమాయకులైన పర్యాటకులపై దాడి చేసి 28 మందిని పొట్టన పెట్టుకున్న పాకిస్తాన్ ఉగ్రమూకలకు బుద్ధి చెప్పాలని, బాధితులకు అండగా ఉండాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి కోరారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో బీజేపీ మండల అధ్యక్షుడు అజిత్‌సింహారెడ్డి ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలపడంతో పాటు మృతుల ఆత్మకు శాంతికి కలగాలని కొవ్వొత్తులతో నివాళులర్పించారు. కార్యక్రమంలో జగన్నాథం, వెంకటేశ్వర్‌రావు, ఆర్మీ హన్మంతు, హన్మంతురెడ్డి, రాంరెడ్డి, విజయ్‌రాం, రాయికోడ్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరికల్: ఉగ్రదాడిలో మృతి చెందిన పర్యాటకులకు బుధవారం మరికల్‌లో రాత్రి కొవ్వొత్తులతో యువకులు ఘనంగా నివాళులర్పించారు.



కోస్గిలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపడుతున్న హిందూ సంఘాల నాయకులు



నారాయణపేటలో..



మరికల్‌లో..



నర్వలో..